సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం
SK1 NEWS HD
# సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
జాతీయ తెలుగు దినపత్రిక
www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com
ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.
PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT
ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 76 | పేజిలు : 08, వెల రూ. 2 రూ/ | శనివారం 06-06-2026

## ఖమేనీతో భేటీ గౌరవంగా భావిస్తా...

- భారత్‌తో ట్రేడ్ డీల్‌పై ట్రంప్ కీలక ప్రకటన
- ఇరాన్ సుప్రీం లీరడ్‌తో భేటీకి సిద్ధమన్న ట్రంప్
- యురేనియం విషయంలో ట్రంప్ వైఖరిలో కీలక మార్పు



భారత్‌తో ట్రేడ్ డీల్ పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. రెండు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్న వేళ ట్రంప్ మీడియా అడిగిన మిగతా 2లో

## అమెరికా ఒత్తిళ్లకు ఇండియా లొంగదు..

- అమెరికా, ఇండియా మధ్య సంబంధాలపై రష్యా అధ్యక్షుడు పుతిన్ కీలక వ్యాఖ్యలు చేశారు.
- అమెరికా ఒత్తిళ్లకు మోడీ సర్కార్ లొంగబోదని పుతిన్ వెల్లడించారు.



అమెరికా, ఇండియా మధ్య సంబంధాలపై రష్యా అధ్యక్షుడు పుతిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా ఒత్తిళ్లకు మోడీ సర్కార్ లొంగబోదని పుతిన్ వెల్లడించారు. రష్యాతో బంధంపై మిగతా 2లో

## లెబనాన్ నుంచి ఇజ్రాయెల్ బలగాలు వైదొలగాలి

- ఆ ఒప్పందాన్ని అంగీకరించం
- హెజ్‌బొల్లా గ్రూప్ నేత నయీమ్ కాశీం డిమాండ్
- ఇజ్రాయెల్, లెబనాన్ ప్రభుత్వం మధ్య కుదిరిన తాజా కాల్పుల విరమణ ఒప్పందాన్ని తాము అంగీకరించబోమని హెజ్‌బొల్లా మిలిటెంట్ గ్రూప్ నాయకుడు నయీమ్ కాశీం తేల్చిచెప్పారు.



బీరూట్: ఇజ్రాయెల్, లెబనాన్ ప్రభుత్వం మధ్య కుదిరిన తాజా కాల్పుల విరమణ ఒప్పందాన్ని తాము అంగీకరించబోమని హెజ్‌బొల్లా మిలిటెంట్ గ్రూప్ నాయకుడు నయీమ్ కాశీం తేల్చిచెప్పారు. మిగతా 2లో

పెద్ద నాయకులను కలవడానికి ప్రయత్నం చేశా..

## ఎవ్వరు కలవలేదు..



- అన్నామలై రాజీనామాపై రాజాసింగ్ కీలక వ్యాఖ్యలు
- తమిళనాడు బీజేపీలో కీలక నేతగా ఎదిగి, ఆ పార్టీతో తన ప్రస్థానాన్ని ముగించుకున్న అన్నామలై వ్యవహారంపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సింగ్ స్పందించారు.
- ప్రధానంగా అన్నామలై రాజీనామా ఆమోదంపై రాజాసింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు.
- తమిళనాడులో బీజేపీకి గుర్తింపు తెచ్చిన అన్నామలై పార్టీని వీడటం దురదృష్టకరమన్నారు.

హైదరాబాద్: తమిళనాడు బీజేపీలో కీలక నేతగా ఎదిగి, ఆ పార్టీతో తన ప్రస్థానాన్ని ముగించుకున్న అన్నామలై వ్యవహారంపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సింగ్ స్పందించారు. మిగతా 2లో

ఆంధ్రా రొయ్య..

## ప్రపంచస్థాయికి వెళ్లాలి

- అమరావతి నుంచి నెల్లూరు వరకు ఆక్వా కారిడార్ అభివృద్ధికి ప్రణాళిక
- భారత సముద్ర ఆహార ఎగుమతుల్లో ఏపీ వాటా 38 శాతం అని వెల్లడి
- ఆక్వా రంగ అభివృద్ధికి కేంద్రానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ
- 'ఆంధ్రా ష్రింప్.. ఇండియా సీ-ఫుడ్' అనే బ్రాండ్ స్థాపించాలని పిలుపు
- ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సైకిల్ తొక్కిన సీఎం చంద్రబాబు
- విశాఖ ఏయూ గ్రౌండ్స్ నుంచి నోవాటెల్ వరకు సాగిన ర్యాలీ
- 5.5 కిలోమీటర్ల దూరాన్ని 21 నిమిషాల్లో పూర్తి చేసిన ముఖ్యమంత్రి
- సీఎంతో పాటు పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు
- ఏపీ అభివృద్ధి చెందితే భారత్ అభివృద్ధి చెందుతుంది: సీఎం చంద్రబాబు..
- భవిష్యత్ అంతా బ్లూ ఎకానమీదేనని, భారతదేశ బ్లూ ఎకానమీకి ఆంధ్రప్రదేశ్‌ను కేంద్ర బిందువుగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు

**విశాఖ ఆక్వా సదస్సులో చంద్రబాబు**

**బ్లూ ఎకానమీకి ఆంధ్రప్రదేశ్‌ను కేంద్ర బిందువుగా తీర్చిదిద్దుతాం**

**విశాఖ రోడ్లపై సీఎం చంద్రబాబు సైకిల్ సవారీ**



విశాఖపట్నంలో జరిగిన సీ-ఫుడ్ ఎగుమతుల జాతీయ వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆక్వా రంగ అభివృద్ధికి తన ప్రభుత్వ దార్శనికతను, భవిష్యత్ ప్రణాళికలను ఆవిష్కరించారు. భారతదేశ సముద్ర ఆహార ఉత్పత్తిలో, ఎగుమతుల్లో ఆంధ్రప్రదేశ్

భవిష్యత్ అంతా బ్లూ ఎకానమీదేనని, భారతదేశ బ్లూ ఎకానమీకి ఆంధ్రప్రదేశ్‌ను కేంద్ర బిందువుగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకోవడంలో ఆక్వా రంగం అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే అగ్రస్థానంలో ఉందని చంద్రబాబు గణాంకాలతో వివరించారు. "దేశ మొత్తం చేపల ఉత్పత్తిలో ఏపీ వాటా 28 శాతం, రొయ్యల ఉత్పత్తిలో ఏకంగా 66 శాతం మనదే. దేశ సముద్ర ఆహార ఎగుమతుల ద్వారా వచ్చే ఆదాయంలో 38 శాతం, అంటే సుమారు

పాలమూరు గడ్డ సాక్షిగా

## రేవంత్ పచ్చి అబద్దాలు



- రాష్ట్రంలోని నీటి పారుదల ప్రాజెక్టు లపై ఎలాంటి అవగాహన లేని సీఎం రేవంత్ రెడ్డి పాలమూరు గడ్డ సాక్షిగా పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆరోపించారు.
- ఒక టీఎంసీకి 15 వేల ఎకరాల పంట సాగు అని కేంద్ర జలసంఘం సమావేశాల్లో చెప్పడం వల్ల పరువు పోవడమే కాకుండా, టీఎంసీకి 15 వేల ఎకరాలు లెక్కగట్టి కేటాయిస్తే తెలంగాణ శాశ్వతంగా నీటి హక్కులు కోల్పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

హైదరాబాద్ : రాష్ట్రంలోని నీటి పారుదల ప్రాజెక్టు లపై ఎలాంటి అవగాహన లేని సీఎం రేవంత్ రెడ్డి పాలమూరు గడ్డ సాక్షిగా పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆరోపించారు. మిగతా 2లో

ఎల్ అండ్ టీ ఆర్మ్డ్ సిస్టమ్స్

## కాంప్లెక్స్‌లో ప్రధాని మోదీ సమీక్ష

**దీర్ఘకాలిక ఇంధన భాగస్వామ్యం**

- ప్రధాని మోదీ ఇవాళ గుజరాత్‌లో పర్యటిస్తున్నారు. సూరత్‌లో ఉన్న ఎల్ అండ్ టీకి చెందిన ఆర్మ్డ్ సిస్టమ్స్ కాంప్లెక్స్‌ను ఆయన విజిట్ చేశారు.
- అక్కడ ఆయన రక్షణరంగ ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించారు.
- సూరత్ ఎల్ అండ్ టీలో అత్యాధునిక రక్షణరంగ పరికరాలను తయారు అవుతున్నాయి.



సూరత్: ప్రధాని మోదీ ఇవాళ గుజరాత్‌లో పర్యటిస్తున్నారు. సూరత్‌లో ఉన్న ఎల్ అండ్ టీకి చెందిన ఆర్మ్డ్ సిస్టమ్స్ కాంప్లెక్స్‌ను ఆయన విజిట్ చేశారు. అక్కడ ఆయన రక్షణరంగ ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించారు. సూరత్ ఎల్ అండ్ టీలో అత్యాధునిక రక్షణరంగ పరికరాలను తయారు అవుతున్నాయి. మిగతా 2లో

బీజేపీతో 18 నెలలుగా

## విభేదాలున్నాయి



- డిసెంబర్‌లోనే రాజీనామా చేయాలనుకున్నట్లు వెల్లడి
- ఎన్నికలు ముగిసే వరకు ఆగాలని పార్టీ సూచించినట్లు చెప్పిన నేత
- రజినీకాంత్ పార్టీ పెట్టకపోవడం వల్లే బీజేపీలో చేరినట్లు వెల్లడి
- వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని ప్రకటన


తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. రెండు రోజుల క్రితం బీజేపీ పార్టీకి మిగతా 2లో

వీరిలో చాలామంది మాజీ సైనికులు,

## వీరికి సరైన పరిహారం అందడం లేదు."

**భారత్ చివరి కొనను సందర్శించా.. రాహుల్ గాంధీ**

- ఆకాంక్షది మోదీ మార్కు వ్యవస్థీకృత హత్య
- నీట్ విద్యార్థి బలవన్మరణంపై ఎక్స్‌లో రాహుల్ గాంధీ ధ్వజం
- లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అండమాన్ నికోబార్ దీవులను సందర్శించారు.
- అక్కడి ప్రకృతి సోయగాలు తనను కట్టిపడేశాయని ఎక్స్ ఖాతా వేదికగా రాసుకొచ్చారు.



శ్రీ విజయపురం: లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అండమాన్ నికోబార్ దీవులను సందర్శించారు. అక్కడి ప్రకృతి సోయగాలు తనను కట్టిపడేశాయని మిగతా 2లో

## పాలన చేతకాకపోతే రాజీనామా చేయాలి



- పాలన చేతకాకపోతే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్.. సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు.
- బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు.

హైదరాబాద్: పాలన చేతకాకపోతే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్.. సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మిగతా 2లో

అలాంటి ఆస్తిని దోచుకుంటుంటే

## చూస్తూ ఊరుకోం

- సీఎం రేవంత్‌రెడ్డి బామ్మర్ది సృజన్‌రెడ్డి రూ.15 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడ్డాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు.
- సింగరేణిలో జరిగిన రూ.1600 కోట్ల కుంభకోణంపై విచారణ జరపాలని కేంద్ర బొగ్గుగనుల శాఖమంత్రి కిషన్ రెడ్డికి కేటీఆర్ లేఖ రాశారు.
- సింగరేణి నిల్వల నుంచి సీఎం రేవంత్ రెడ్డి రూ.1600 కోట్ల విలువైన 40 లక్షల టన్నుల బొగ్గును మాయం చేశారని, స్టాక్ యార్డుల్లో ఉండాల్సిన బొగ్గును అప్పనంగా అమ్ముకున్నారని ఆరోపించారు.
- కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక సింగరేణి వరుస కుంభకోణాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిందని విమర్శించారు.
- నైని కుంభకోణం మొదలుకొని.. వందల అక్రమాలు జరిగినా ఇంతవరకూ కేంద్రం ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు.
- స్వయంగా కిషన్ రెడ్డే బొగ్గుగనుల శాఖ మంత్రిగా ఉండగా.. రాష్ట్రంలో ఇంత దుర్మార్గమైన కుంభకోణం జరగడం సిగ్గుచేటన్నారు.

**రూ.1600 కోట్ల బొగ్గు కుంభకోణం**

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి కేటీఆర్ లేఖ**

సింగరేణిలో జరిగిన రూ.1600 కోట్ల కుంభకోణం పై విచారణ జరపాలని కేంద్ర బొగ్గు గనుల శాఖమంత్రి కిషన్ రెడ్డికి కేటీఆర్ లేఖ రాశారు. సింగరేణి నిల్వల నుంచి సీఎం రేవంత్ రెడ్డి రూ.1600 కోట్ల విలువైన 40 లక్షల టన్నుల బొగ్గును మాయం చేశారని, స్టాక్ యార్డుల్లో ఉండాల్సిన బొగ్గును మిగతా 2లో



## చేనేత సంప్రదాయాన్ని భావితరాలకు అందించాలి



- చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల – 'థ్రెడ్ పోచంపల్లి' ఎగ్జిబిషన్ ప్రారంభం
- పోచంపల్లి ఇక్కత్ చేనేత కళకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందని, ఇక్కడి నేతన్నల నైపుణ్యం తెలంగాణకు గర్వకారణమని చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.

పోచంపల్లి ఇక్కత్ చేనేత కళకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందని, ఇక్కడి నేతన్నల నైపుణ్యం తెలంగాణకు గర్వకారణమని చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మిగతా 2లో

## విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని

# అందించేలా "నెట్ జీరో హెల్తీ క్యాంపస్"





### కర్నూలు కలెక్టర్ డా.ఏ.సిరి

### ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలి

### పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ శ్యాంబాబు

కర్నూలు ప్రతినిధి/ వెల్దుర్తి, జూన్ 05, (సీమకిరణం న్యూస్): నెట్ జీరో హెల్దీ క్యాంపస్ కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం లభిస్తుందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా వెల్దుర్తి మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో నెట్ జీరో హెల్దీ క్యాంపస్ లో భాగంగా అల్ట్రా హై డెన్సిటీ ప్లాంటింగ్ కార్యక్రమంలో పాల్గొని మామిడి, నేరేడు మొక్కలను జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ శ్యాంబాబు నాటారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని, ఉపాధి హామీ శ్రామికులతో సంభాషించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛత, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో భాగంగా విద్యాసంస్థలను "నెట్ జీరో హెల్తీ క్యాంపస్‌లు" గా అభివృద్ధి చేసే కార్యక్రమాన్ని చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. పాఠశాలలు తమకు కావాల్సిన విద్యుత్తును సోలార్ ద్వారా సొంతంగా తయారు చేసుకోవడంతో పాటు, వ్యర్థాలను రీసైకిల్ చేయడం మరియు పచ్చదనం పెంచడమే నెట్ జీరో హెల్దీ క్యాంపస్ యొక్క ముఖ్య ఉదేశ్యం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "నెట్ జీరో వేస్ట్" కార్యక్రమంలో భాగంగా రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్లలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు, సేంద్రియ వ్యర్థాలను కంపోస్ట్‌గా మార్చేందుకు కంపోస్ట్ పిట్స్ ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా చేపడుతున్న ఈ కార్యక్రమం భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ప్రస్తుతం అటవీ విస్తీర్ణం 6 శాతం మాత్రమే ఉండగా, దానిని 33 శాతానికి పెంచే లక్ష్యంతో ఈ ఏడాది జిల్లా వ్యాప్తంగా 45 లక్షల మొక్కలు నాటేందుకు కార్యాచరణ రూపొందించినట్లు కలెక్టర్ తెలిపారు. అందులో భాగంగా ఒకే రోజు లక్ష మొక్కలను నాటుతున్నమన్నారు. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ ప్రాంతాల్లో విస్తృతంగా మొక్కల నాటకం చేపట్టి, ప్రతి విద్యార్థికి మరియు దుకాణానికి ఒక మొక్క అందజేసి వాటి సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. 'అనంత అరణ్య' కార్యక్రమంలో భాగంగా సుమారు 1600 రకాల మొక్కలు, హెర్బ్స్, ష్రబ్స్‌ను శాస్త్రీయ పద్ధతుల్లో నాటి ప్రతి పాఠశాలలో చిన్న అరణ్యాలను అభివృద్ధి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో ఆహ్లాదకరమైన, ప్రశాంతమైన వాతావరణం ఏర్పడటంతో పాటు పిల్లల్లో మొక్కల సంరక్షణ, ప్రకృతి పై ప్రేమ మరియు పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెరుగుతుందన్నారు.



భవిష్యత్ తరాలకు ఆస్తులతో పాటు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. హై డెన్సిటీ ప్లాంటేషన్, నెట్ జీరో వేస్ట్, కిచెన్ గార్డెన్లు, సోలార్ విద్యుత్ వినియోగం వంటి కార్యక్రమాలు పర్యావరణ పరిరక్షణకు తోడ్పడతాయన్నారు. కర్నూలు నగరంలో రోజుకు 200 టన్నులకు పైగా ఉత్పత్తి అవుతున్న ఘన వ్యర్థాలను కంపోస్టింగ్, రీసైక్లింగ్ ద్వారా నిర్వహిస్తున్నామని, ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్, ఎంఆర్ఎఫ్ ద్వారా తడి--పొడి చెత్తను శాస్త్రీయంగా ప్రాసెస్ చేస్తున్నామన్నారు. అలాగే 15 మెగావాట్ల సామర్థ్యంతో "వేస్ట్ టు వెల్త్" ప్రాజెక్టుకు ఆమోదం లభించిందని, ప్రజల సహకారంతో స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలు ఇళ్లలో ఉండే చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి అందించాలని కలెక్టర్ సూచించారు. తడి చెత్తతో కంపోస్ట్ తయారు చేసి వ్యవసాయానికి వినియోగించవచ్చని, పొడి చెత్తను రీసైకిల్ చేయవచ్చన్నారు. చెత్తను రోడ్లు, చెరువులు, కాలువల్లో వేయకుండా పర్యావరణాన్ని కాపాడాలని, ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, నీటి సంరక్షణ, మొక్కలు నాటడం వంటి చర్యల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు.

పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం బాబు మాట్లాడుతూ విద్యార్థులు, యువత పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు, విద్యాసంస్థల నిర్మాణం, మౌలిక వసతుల కల్పన వంటి అనేక పనులు మన రాష్ట్ర ప్రభుత్వం హయాంలోనే జరిగాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే కే.ఈ. ప్రభాకర్ కృషితో స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాలకు మంజూరు లభించగా, మాజీ ఉప ముఖ్యమంత్రి కే.ఈ కృష్ణమూర్తి హయాంలో భవన నిర్మాణం పూర్తయ్యిందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యత తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. పాఠశాల ఆవరణలోనే కాకుండా ఇంటి వద్ద కూడా మొక్కలు పెంచడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడవచ్చన్నారు. ప్రకృతిని కాపాడడంలో చెట్ల పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ, గతంలో రైతులు పెద్ద చెట్లను సంరక్షిస్తూ వ్యవసాయం చేసేవారని, ప్రస్తుతం ఆదాయం పేరుతో చెట్ల తొలగింపు పెరుగుతోందన్నారు. చెట్ల నరికివేత, పర్యావరణ నాశనం కారణంగా వర్షపాతం విధానాల్లో మార్పులు చోటుచేసుకుంటున్నాయన్నారు. భవిష్యత్తు తరాల కోసం ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ప్రతి కుటుంబం తమ ఇంటి వద్ద చెట్లు, పూల మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచుకుని ప్రకృతి సంరక్షణలో ముందుండాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలన్నారు. పాఠశాల ప్రాంగణంలో నీడనిచ్చే మరియు పర్యావరణానికి ఉపయోగపడే చెట్లను నాటాలన్నారు. విద్యార్థుల్లో ప్రకృతి పట్ల ప్రేమ, చెట్ల సంరక్షణపై అవగాహన పెంపొందించేలా ప్రోత్సహించాలని కోరారు. ప్రస్తుతం ఏర్పాటు చేస్తున్న వనం భవిష్యత్తులో పచ్చదనంతో కళకళలాడుతూ పక్షులు, వివిధ రకాల చిన్న జంతువులకు ఆశ్రయంగా మారుతుందని తెలిపారు. ఈ వనాన్ని సంరక్షించి, మొక్కలు సజీవంగా పెరిగేలా చూసుకోవడం విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు స్థానికులందరి బాధ్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సమిష్టి కృషితో వనాన్ని అభివృద్ధి చేసి భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డ్వామా పిడి నరసింహ రెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ రమణ రెడ్డి, డ్వామా ఏపిడి పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## 26.69 కోట్లతో వాటర్ ట్యాంక్

# పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కోట్ల





డోన్ టౌన్, జూన్ 05,(సీమ కిరణం న్యూస్): డోన్ పట్టణ ప్రజలకు మెరుగైన త్రాగునీటి సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో అమృత్ 2.0 పథకం కింద చేపట్టనున్న అభివృద్ధి పనులకు నేడు డోన్ పట్టణంలోని అన్నా క్యాంటీన్ సమీపంలో భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డిపాల్గొని శంకుస్థాపన చేశారు. రూ.26.69 కోట్ల వ్యయంతో అమలు కానున్న ఈ ప్రాజెక్టు ద్వారా పాతపేటలో 7.5 లక్షల లీటర్ల సామర్థ్యంతో ఒక ఓవర్ హెడ్ నీటి ట్యాంకు, ఆంజనేయస్వామి కొండపై 10 లక్షల లీటర్ల సామర్థ్యంతో మరో ఓవర్ హెడ్ నీటి ట్యాంకు నిర్మించనున్నారు. అదేవిధంగా పట్టణంలోని పలు ప్రాంతాలకు త్రాగునీటిని సమర్థవంతంగా సరఫరా చేసేందుకు కొత్త పైప్‌లైన్ వ్యవస్థను కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, డోన్ పట్టణంలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అమృత్ 2.0 పథకం ద్వారా ఈ నిధులను మంజూరు చేసిందన్నారు. ఈ పనులు పూర్తయిన అనంతరం పట్టణ ప్రజలకు నాణ్యమైన త్రాగునీరు అందుబాటులోకి వచ్చి, నీటి ఇబ్బందులు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం కట్టుబడి ఉందని, డోన్ పట్టణ అభివృద్ధికి మరిన్ని ప్రాజెక్టులను తీసుకువచ్చేందుకు కృషి కొనసాగిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## నవచేతన లక్ష్యాలపై అంగన్వాడీ

# కార్యకర్తలకు ఐసీడీఎస్ శిక్షణ కార్యక్రమం



వెల్దుర్తిలో ఐసీడీఎస్ ప్రాజెక్టు, సీడీపీవో ఆధ్వర్యంలో విజయవంతమైన కార్యక్రమం

వెల్దుర్తి, జూన్ 05, (సీమకిరణం న్యూస్): కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు వెల్దుర్తి సీడీపీవో ఆధ్వర్యంలో 0 నుండి 6 సంవత్సరాల పిల్లల ఆరోగ్య పరిస్థితులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనారోగ్య సమస్యలతో ఉన్న పిల్లలను ఎలా గుర్తించాలి, వారికి ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించాలి, పౌష్టికాహారం ఏ విధంగా అందించాలి అనే అంశాలపై అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. అలాగే నవచేతన యాప్‌లో ఎటువంటి పిల్లలను హోం విజిట్ చేస్తూ పిల్లల మైల్స్‌టోన్స్‌ను గుర్తించి, వాటిలో ఉన్న లోపాలను గమనించి యాప్‌లోనే నమోదు చేసి శాఖ అధికారులకు పంపించే విధానాన్ని వివరించారు. వెయ్యి రోజుల కార్యక్రమంలో గర్భిణీ దశ నుంచి పిల్లవాడికి రెండు సంవత్సరాలు పూర్తయ్యే వరకు ఆరోగ్యం, పోషణ, విద్యకు సంబంధించిన మైల్స్‌టోన్స్‌పై తల్లులకు ఎలా అవగాహన కల్పించాలి, సేవలను కమ్యూనిటీకి ఎలా అందించాలి అనే విషయాలను వివరించారు. నవచేతన కార్యక్రమం ఉద్దేశాలు, ప్రయోజనాలపై కూడా సమగ్రంగా చర్చించారు. ఈ శిక్షణ కార్యక్రమం కస్తూరిబా పాఠశాలలో నిర్వహించబడింది. కార్యక్రమంలో డాక్టర్ నవీన్ కుమార్, ఐసీడీఎస్ సూపర్వైజర్లు శ్రీమతి పద్మావతి, సరస్వతమ్మ, బ్లాక్ కోఆర్డినేటర్ శ్రీమతి సుజాతతో పాటు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# బూత్ లెవెల్ అధికారులకు ఎన్నికల కిట్లు పంపిణీ

### తహసీల్దార్ భారతి , ఎంపీడీవో శ్రీనివాసరావు



ప్యాపిలి జూన్ 05 (సీమ కిరణం న్యూస్) : ఒక్క ఓటరు కూడా విడిపోకూడదు అని బూత్ లెవెల్ అధికారులకు తహసీల్దార్ భారతి , ఎంపీడీవో శ్రీనివాసరావు దిశానిర్దేశం చేశారు .ఓటరు జాబితా స్వచ్ఛంగా ఉంటేనే ప్రజాస్వామ్యం బలపడుతుంది. ఇంటింటికీ వెళ్లి 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయండి. చనిపోయిన వారి పేర్లు, డబుల్ ఎంట్రీలు తొలగించండి అని తహసీల్దార్ భారతి బి ఎల్ వో లకు సూచించారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని 42 మంది బూత్ లెవెల్ అధికారులకు ఎన్నికల సంఘం కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ఓటరు జాబితా స్వచ్ఛంగా ఉంటేనే ప్రజాస్వామ్యం బలపడుతుంది. ఇంటింటికీ వెళ్లి 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయండి. చనిపోయిన వారి పేర్లు, డబుల్ ఎంట్రీలు తొలగించండి అని తహసీల్దార్ భారతి బి ఎల్ ఓ లకు సూచించారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని 81 మంది బూత్ లెవెల్ అధికారులకు ఎన్నికల సంఘం కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్, బూత్ లెవెల్ అధికారులు పాల్గొన్నారు.

# చెట్టు నాటండి ప్రాణవాయువు పెంచండి

### ఎంపీడీవో శ్రీనివాసరావు ,తహసిల్దార్ భారతి





ప్యాపిలి జూన్ 05 (సీమ కిరణం న్యూస్) : చెట్లు నాటండి ప్రాణవాయువు పెంచండి అని ఎంపీడీవో శ్రీనివాసరావు ,తహసిల్దార్ భారతి మండల ప్రజలను కోరారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం ఎంపీడీవో ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఒక మొక్క నాటడం అంటే భవిష్యత్ తరాలకు ప్రాణం పోయడమే. అధికారులు, ప్రజలు కలిసి పచ్చదనం పెంచితేనే వాతావరణ సమతుల్యత సాధ్యం అవుతుందని ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసిల్దార్ భారతి అన్నారు. శుక్రవారం తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో , తహసిల్దార్, పంచాయతీ కార్యదర్శి వారి సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్క నాటడంతో పని అయిపోలేదు. అది వృక్షంగా ఎదిగే వరకు నీళ్లు పోసి, సంరక్షించే బాధ్యత నాటిన వారిదే" అని ఎంపీడీవో సూచించారు. ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు, పెళ్లిరోజు నాడు ఒక్క మొక్క నాటితే చాలు. 5 ఏళ్లలో మండలం పచ్చదనంతో కళకళలాడుతుంది" అని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, శివ కుమార్ గౌడ్, విఆర్ఓ సుదర్శన్ , పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## డోన్ లో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం ఎమ్మెల్యే కోట్ల





డోన్ టౌన్, జూన్ 05,(సీమ కిరణం న్యూస్): డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) కార్యక్రమంలో భాగంగా ఈ రోజు శుక్రవారం డోన్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా, ప్రజలు నీటి సరఫరా, రోడ్లు, పింఛన్లు, విద్యుత్, ఆరోగ్య సదుపాయాలు వంటి ప్రధాన సమస్యలను ఎమ్మెల్యే కి వివరించారు. ఎమ్మెల్యే ప్రతి వినతిని శ్రద్ధగా పరిశీలించి, సంబంధిత శాఖాధికారులతో సమన్వయం చేసి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రజలు ఎప్పుడైనా తమ సమస్యలను తెలియజేయవచ్చని సూచిస్తూ, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు.

# మొక్కలు నాటడం మన అందరిదీ బాధ్యత

### ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోట్ల





డోన్ టౌన్, జూన్ 05,(సీమ కిరణం న్యూస్): ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని డోన్ పట్టణంలోని నూతనంగా నిర్మించనున్న ద్రోణాచార్య నగర వనంలో మొక్కల నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,"పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత. భవిష్యత్ తరాలకు ఆరోగ్యవంతమైన జీవనాన్ని అందించాలంటే ప్రకృతిని ప్రేమించాలి. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించటం, మొక్కలు నాటటం వంటివి చిన్నచిన్న కృషిలా కనిపించినా, దీర్ఘకాలికంగా పెద్ద మార్పులకు దారితీస్తాయి" త్వరలో ద్రోణాచార్య నగర వనం ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే ప్రజలందరికీ పర్యావరణంపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా యువత ముందుకు రావాలని కోరారు.

## డీఎస్సీపై ప్రభుత్వం ఫుల్ క్లారిటీ..

# హారిజాంటల్ రిజర్వేషన్‌పై సుదీర్ఘ వివరణ

ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల నిర్వహించిన మెగా డీఎస్సీ నియామకాలపై అభ్యర్థులు, మీడియా, సోషల్ మీడియాలో వ్యక్తమవుతున్న సందేహాలు, ఆరోపణలపై ప్రభుత్వం పూర్తిస్థాయిలో వివరణ ఇచ్చింది. పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కోన శశిధర్, శాప్ ఎండీ భరణి తదితర ఉన్నతాధికారులు మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ప్రతి నియామకం నిబంధనల మేరకే జరిగిందని, ఎక్కడా ఎలాంటి అక్రమాలకు తావులేదని తేల్చిచెప్పారు. ముఖ్యంగా, హారిజాంటల్ రిజర్వేషన్ విధానంపై చాలా మందికి సరైన అవగాహన లేకపోవడం వల్లే ఈ అపోహలు తలెత్తుతున్నాయని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో రెండు రకాల రిజర్వేషన్లు అమలవుతాయని అధికారులు వివరించారు. అవి వర్టికల్ (నిలువు) మరియు హారిజాంటల్ (అడ్డం) రిజర్వేషన్లు. వర్టికల్ రిజర్వేషన్: ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ వంటి సామాజిక వర్గాలకు కల్పించే రిజర్వేషన్‌ను వర్టికల్ రిజర్వేషన్ అంటారు. దీనికోసం 100 పాయింట్ల రోస్టర్ విధానం అమల్లో ఉంటుంది. ఇందులో ప్రతి కేటగిరీకి నిర్దిష్ట రోస్టర్ పాయింట్లు కేటాయించి ఉంటాయి. ఈ కేటగిరీలకు చెందిన అభ్యర్థులు మెరిట్ ఆధారంగా ఓపెన్ కేటగిరీలో కూడా పోటీ పడవచ్చు. దీనివల్ల కొన్నిసార్లు ఆయా వర్గాలకు నిర్దేశించిన శాతం కంటే ఎక్కువ మంది ఎంపికయ్యే అవకాశం ఉంటుంది. హారిజాంటల్ రిజర్వేషన్: మహిళలు, దివ్యాంగులు, మాజీ సైనికోద్యోగులు, క్రీడాకారులు వంటి ప్రత్యేక కేటగిరీలకు కల్పించేది హారిజాంటల్ రిజర్వేషన్. సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం, ఈ కేటగిరీలకు నిర్దిష్ట రోస్టర్ పాయింట్లు ఉండవు.

## స్టాక్ మార్కెట్‌పై బేర్ దెబ్బ..
## గంటల్లోనే ఆవిరైన రూ.3 లక్షల కోట్లు




దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం (సెప్టెంబర్ 30) భారీ నష్టాలతో కొనసాగుతున్నాయి. దాదాపు సూచీలు మొత్తం దిగువకు పయనిస్తున్నాయి. నెమ్మదిగా ప్రారంభమైన మార్కెట్ క్రమంగా క్షీణిస్తోంది. ఈ క్రమంలో మొదటి రెండు మూడు గంటల్లోనే సెన్సెక్స్, నిఫ్టీ 1 శాతానికిపైగా పడిపోయాయి. ఈ క్రమంలో మధ్యాహ్నం 2:48 గంటల ప్రాంతంలో సెన్సెక్స్ 1256 పాయింట్ల నష్టంతో 84,315 వద్ద ఉంది. ఇదే సమయంలో నిఫ్టీ 370 పాయింట్లు పతనమై 25,809 పాయింట్ల వద్ద ట్రేడవుతోంది. మరోవైపు బ్యాంక్ నిఫ్టీ 820 పాయింట్లు నష్టపోయి 53,009 స్థాయికి చేరుకుంది. ఈ క్రమంలో మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు కూడా ఒత్తిడికి లోనయ్యాయి.

### గంటల్లోనే

మార్కెట్లు గత రెండు వారాలుగా రికార్డు స్థాయిలను తాకడం లేదా రికార్డు స్థాయికి చేరుకున్నాయి. గత వారమే నిఫ్టీ తొలిసారిగా 26,000 కంటే పైకి వెళ్లింది. అయితే ఇక్కడి నుంచి సోమవారం ట్రేడింగ్‌లో కరెక్షన్ వచ్చింది. పెరిగిన తర్వాత ఇప్పుడు మార్కెట్లో సేల్స్ వైపు ప్రాఫిట్ బుకింగ్ కనిపిస్తోంది. అయితే ప్రాఫిట్ బుకింగ్ కాకుండా మార్కెట్ క్షీణించడం వెనుక మరికొన్ని కారణాలు కూడా ఉన్నాయి. ఇదే సమయంలో మరికొంత మంది మదుపర్లు కొన్ని గంటల్లోనే దాదాపు 3 లక్షల కోట్ల రూపాయలు కోల్పోయారు.

### స్టాక్ మార్కెట్ ఎందుకు పడిపోయింది?

ఎందుకంటే స్టాక్ మార్కెట్ డేటా ప్రకారం విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు శుక్రవారం విక్రయాలవైపు మొగ్గుచూపారు. ఆ క్రమంలో రూ. 1,209.10 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. ఇది కాకుండా గ్లోబల్ మార్కెట్లో సోమవారం భారీ క్షీణత నెలకొంది. జపాన్‌లో నిక్కీ 1800 పాయింట్ల మేర పడిపోయింది. కొత్త ప్రధానమంత్రి పేరు ప్రకటన తర్వాత వడ్డీ రేట్లు వేగంగా పెరుగుతాయనే భయం పెరిగింది. దీంతో జపాన్ స్టాక్ మార్కెట్ సూచీలు భారీగా పడిపోయాయి.

### ఉద్రిక్తత కూడా..

మరోవైపు మధ్యప్రాచ్యంలోని ఉద్రిక్తతలు కూడా మార్కెట్ క్షీణతకు ఓ కారణమని చెప్పవచ్చు. ఇరాన్ మద్దతు ఉన్న బలగాలపై ఇజ్రాయెల్ నిరంతరాయంగా దాడులకు పాల్పడుతున్న కారణంగా ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశం ఉందని, ఇందులో అమెరికా పాత్ర పెరుగుతుందనే ఊహాగానాలు కూడా మార్కెట్‌ను ఆందోళనకు గురిచేశాయి. నెలల తరబడి మార్కెట్లు ఈ పరిస్థితిని గమనిస్తున్నప్పటికీ వారాంతంలో ఇజ్రాయెల్ హిజ్బుల్లా చీఫ్ సయ్యద్ హసన్ నస్రల్లాను హతమార్చడంతో ఉద్రిక్తత మరింత పెరిగింది. దీంతో ఇన్వెస్టర్లు అప్రమత్తమయ్యారు. ఈ సెంటిమెంట్ సహా పలు అంశాల నేపథ్యంలో భారత స్టాక్ మార్కెట్లు కూడా దిగువకు పయనించాయి.

## ఈవీలు కొనుగోలు చేసేవారికి గుడ్ న్యూస్..
## రేపటి నుంచి రూ. 50 వేల వరకు తగ్గింపు



వచ్చే నెల నుంచి ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేయాలనుకునేవారికి గుడ్ న్యూస్ వచ్చేసింది. ఎందుకంటే అక్టోబర్ 1, 2024 నుంచి యోజన స్కీం అమల్లోకి రానుంది. పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకుని వాయు కాలుష్యాన్ని తగ్గించే చర్యల్లో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం డ్రైవ్ పథకాన్ని అమలు చేస్తోంది. దీనిలో ఎలక్ట్రిక్ ట్రక్కులు, టెంపో, ద్విచక్ర వాహనాల కొనుగోలుపై ఫేమ్ 1, ఫేమ్ 2 వంటి సబ్సిడీలు అందుబాటులో ఉంటాయి. దీంతో పాటు ఈ పథకం కింద దేశవ్యాప్తంగా 88,500 ప్రదేశాలలో కొత్త ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్లు కూడా ఏర్పాటు చేయనున్నారు.

### 50 వేల వరకు సబ్సిడీ

ఈ క్రమంలో 2024-25లో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలకు ఒక్కో వాహనానికి రూ. 5,000, త్రీవీలర్‌లకు ఒక్కో వాహనానికి రూ.50,000 ఆర్థిక సహాయాన్ని అందించనున్నారు. ఇదే సబ్సిడీ 2025-26లో టూ వీలర్లకు అయితే రూ. 2500, మూడు చక్రాల వాహనాలకు రూ. 25000 వరకు అందిస్తారు. సెప్టెంబరు 11న కేంద్ర మంత్రివర్గం %ూవీ జు%-డ్రైవ్ స్కీమ్ కోసం రూ. 10,900 కోట్ల మొత్తాన్ని ఆమోదించింది. ఈ సబ్సిడీ పథకంలో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు, త్రీ-వీలర్లు, ఎలక్ట్రిక్ బస్సులు మాత్రమే చేర్చబడ్డాయి. అయితే హైబ్రిడ్ కార్లు, ఎలక్ట్రిక్ కార్లు మాత్రం వీటిలో లేవు. ఈ పథకం కింద 24.79 లక్షల ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు, 3.16 లక్షల ఇ త్రీ వీలర్లు, 14,028 ఎలక్ట్రిక్ బస్సులకు మద్దతు లభించనుంది.

### సబ్సిడీ పొందాలంటే

ఈ పథకం కింద స్థానికంగా పరికరాలను పొందే %జుఎ% తయారీదారులు ఆర్థిక సహాయం పొందుతారు. సబ్సిడీ పొందడానికి %జుఎ% పరికరాల భాగాలను స్థానికంగా అసెంబుల్ చేయాలి. అయితే సరఫరాదారులు విడిభాగాలను దిగుమతి చేసుకోవచ్చు. స్థానిక %జుఎ% తయారీని %ూవీూ% కింద ప్రోత్సహిస్తామని సీనియర్ అధికారులు తెలిపారు. దీని కింద సబ్సిడీ పొందడానికి, కంపెనీలు పథకం నోటిఫికేషన్ జారీ చేసిన ఆరు నెలల్లోపు %ూవీూ% నిబంధనలను పాటించాలి. సబ్సిడీ పొందుతున్న కంపెనీలు ఈవీ పరికరాలను భారతదేశంలోనే తయారు చేస్తున్నాయని నిర్ధారించుకోవాల్సి ఉంటుందని ఆయన వెల్లడించారు.

### కాలుష్యం

ప్రస్తుతం వాయు కాలుష్యంలో ఎక్కువ భాగం వాహనాల వల్లే జరుగుతోంది. దీనిపై ప్రభుత్వం ఎక్కువగా దృష్టి సారిస్తోంది. కాలుష్యం వల్ల కలిగే ప్రమాదాల నుంచి తగ్గించడమే ఈ స్కీం ప్రధాన లక్ష్యం. దీంతో పాటు మారుమూల గ్రామీణ ప్రాంతాలను రోడ్డు మార్గం ద్వారా అనుసంధానించడానికి ప్రధానమంత్రి గ్రామీణ రహదారి పథకం కొత్త దశను కూడా క్యాబినెట్ ప్రకటించింది. ఇందులో 62,500 కి.మీ పొడవున కొత్త రోడ్లు నిర్మించనున్నారు. ఈ పథకానికి దాదాపు 70 వేల కోట్లు ఖర్చు చేయనున్నారు. ఎలక్ట్రిక్ వాహనాల సౌకర్యానికి అనుగుణంగా రోడ్లను అభివృద్ధి చేయనున్నారు.

## పడకేసిన పారిశ్రామికం
### ఆగస్టులో మైనస్ 1.8 శాతం వృద్ధి నమోదు

న్యూఢిల్లీ: పారిశ్రామికోత్పత్తికి కీలకమైన ఇన్‌ఫ్రా రంగం ఆగస్టు నెలలో పడకేసింది. ఎరువులు, ఉక్కు మినహా మిగతా ఆరు రంగాలు బొగ్గు, క్రూడాయిల్, సహజ వాయువు, రిఫైనరీ ఉత్పత్తులు, సిమెంట్, విద్యుత్ ప్రతికూల వృద్ధిని నమోదు చేశాయి. దీంతో ఆగస్టులో ఇన్‌ఫ్రా రంగం వృద్ధి రేటు మైనస్ 1.8 శాతంగా నమోదైంది. ఇన్‌ఫ్రా రంగం ప్రతికూల వృద్ధిని నమోదు చేయడం మూడున్నరేళ్ల తర్వాత తొలిసారి. 2021 ఫిబ్రవరిలో ఈ రంగం వృద్ధి మైనస్ 3.3 శాతం ఉంది. ఈ రంగం వృద్ధి రేటు గత నెలలో 6.1 శాతం ఉండగా గత ఏడాది ఆగస్టులో 13.4 శాతం ఉంది. కాగా ఏప్రిల్-ఆగస్టు నెలల మధ్య కాలంలో ఇన్‌ఫ్రా వృద్ధి రేటు 4.6 శాతంగా నమోదైంది.

## బంగారు ప్రియులకు గుడ్ న్యూస్..
# తగ్గిన బంగారం ధరలు




బంగారం అంటే భారతీయులకు ఎంతో ఇష్టం. ఏ మాత్రం డబ్బులు ఉన్నా పసిడి కొన్ని పెట్టుకుందామనుకుంటారు. భవిష్యత్తులో ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా.. మన దగ్గర ఉన్న బంగారమే ఆస్తి అవుతుందని చాలా మంది పేద, మధ్య తరగతి ప్రజలు సైతం బంగారం కొనేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. ముఖ్యంగా పేద, మధ్య తరగతి ప్రజలు బంగారం కొనేటప్పుడు చూసేది ధర, గతంలో ధర ఎలా ఉంది, భవిష్యత్తులో తగ్గుతుందా, పెరుగుతుందా అని ఆలోచిస్తూ ఉంటారు. ఇలా గత కొద్దిరోజులుగా బంగారం ధరలు ఎలా ఉన్నాయో చూసి పెరిగితే కొద్ది రోజులు ఆగుదామని, ధర తగ్గితే వెంటనే కొనుగోలు చేస్తుంటారు. మరి ఈరోజు (1 అక్టోబర్ 2024) బంగారం, వెండి ధరలు తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలతో సహా, దేశంలోని ప్రధాన నగరాల్లో ఏ విధంగా ఉన్నాయో చూద్దాం.బంగారం ధరలు ద్రవ్యోల్బణం, అంతర్జాతీయ పరిస్థితుల్లో మార్పు, సెంట్రల్ బ్యాంక్ గోల్డ్ రిజర్వ్, వడ్డీ రేట్లలో హెచ్చుతగ్గులు, నగల మార్కెట్‌లతో సహా అనేక పరిణామాల ప్రభావం బంగారం, వెండి ధరలపై ఆధారపడి ఉంటాయి.

### తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధర

హైదరాబాలో 22 క్యారెట్ల బంగారం ధర చూసుకుంటే సెప్టెంబర్ 30 సోమవారం ధరతో పోలిస్తే అక్టోబర్ 1 మంగళవారం బంగారం ధర స్వల్పంగా తగ్గింది. గ్రాముకు ఒక రూపాయి ధర తగ్గింది. గ్రాము బంగారం ధర రూ.7,079గా ఉండగా, పది గ్రాముల బంగారం ధర రూ.70,790గా ఉంది. 24 క్యారెట్ల బంగారం ధర గ్రాము 7,723గా ఉండగా, పది గ్రాముల బంగారం ధర రూ.77,230గా ఉంది. ఇవే ధరలు తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన నగరాలైన విజయవాడ, విశాఖ పట్నంతో పాటు తెలంగాణలోని వరంగల్ లో కూడా కొనసాగుతున్నాయి.దేశ రాజధాని ఢిల్లీలో 22, 24 క్యారెట్ల బంగారానికి సంబంధించి సోమవారంతో పోలిస్తే మంగళవారం గ్రాముకు రూపాయి తగ్గింది. 22 క్యారెట్ల గ్రాము బంగారం ధర రూ. 7,094గా ఉంది. పది గ్రాముల బంగారం ధర రూ.70,940గా ఉంది. 24 క్యారెట్ల బంగారం గ్రాము ధర ఢిల్లీలో రూ.7,738గా ఉంది. అదే పది గ్రాముల బంగారం అయితే రూ.77,380గా ఉంది.దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 22 క్యారెట్ల బంగారం ధర గ్రాము రూ.7,079గా ఉంది. అదే పది గ్రాముల బంగారం ధర రూ.70,790గా ఉంది. ప్యూర్ గోల్డ్ 24 క్యారెట్ల బంగారం గ్రాము ధర రూ.7,723గా ఉంది. పది గ్రాముల బంగారం ధర రూ.77,230గా ఉంది.చెన్నైలో 22 క్యారెట్ల గ్రాము బంగారం ధర రూ. 7,079గా ఉండగా, పది గ్రాముల బంగారం ధర రూ.70,790గా ఉంది. అదే 24 క్యారెట్ల బంగారం అయితే గ్రాము ధర రూ.7,723కు చేరుకోగా, పది గ్రాముల బంగారం ధర రూ.77,230గా ఉంది.

### దేశంలో వెండి ధరలు

దేశంలోని ప్రధాన నగరాల్లో వెండి ధరలు చూస్తే.. సోమవారంతో పోలిస్తే మంగళవారం స్వల్పంగా ధర తగ్గింది. దీంతో హైదరాబాద్ సహా తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన విజయవాడ, విశాఖపట్టణంతో పాటు తెలంగాణలోని వరంగల్ నగరాల్లో నేడు వెండి ధర కిలో రూ.1,00,900గా ఉంది.

# కనీస పెట్టుబడి రూ.10 లక్షలు

### అధిక రిస్క్ తీసుకోగలిగే వారి కోసం సరికొత్త ఇన్వెస్ట్‌మెంట్ సాధనం
### ఆమోదం తెలిపిన సెబీ బోర్డు

ముంబై: క్యాపిటల్ మార్కెట్ నియంత్రణ మండలి సెబీ కేంద్ర బోర్డు సోమవారం సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అధిక రిస్క్ తీసుకోగలిగే హై నెట్‌వర్త్ ఇండివిడ్యువల్స్ (హెచ్ఎన్ఐ) కోసం సరికొత్త అసెట్ క్లాస్‌ను ప్రవేశ పెట్టేందుకు సెబీ బోర్డు ఆమోదం తెలిపింది. ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటజీస్ పేరుతో పిలిచే ఈ అసెట్ క్లాస్‌లో కనీస పెట్టుబడి పరిమితి రూ.10 లక్షలుగా ఉండనుంది. అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలు హెచ్ఎన్ఐల కోసం లాంగ్-షార్ట్ ఈక్విటీ వంటి అధిక రిస్క్ వ్యూహాలతో కూడిన పెట్టుబడి పథకాలను ఆఫర్ చేయవచ్చని నియంత్రణ మండలి తన ప్రకటనలో ప్రస్తావించింది. సరికొత్త అసెట్ క్లాస్ విడుదలపై ప్రజాభిప్రాయం కోరుతూ సెబీ ఈ జూలైలో చర్చాపత్రాన్ని విడుదల చేసింది. ప్రస్తుతం మార్కెట్లో అందుబాటులో ఉన్న మ్యూచువల్ ఫండ్ (ఎంఎఫ్) పథకాలు, పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ సేవలకు (పీఎంఎస్) మధ్య అంతరాన్ని పూడ్చడమే ఈ పెట్టుబడి సాధనం ముఖ్య ఉద్దేశం.సెబీ చైర్‌పర్సన్ మాధవి పురి బుచ్‌పై అమెరికన్ మార్కెట్ రీసెర్చ్, షార్ట్ సెల్లింగ్ కంపెనీ హిండెన్‌బర్గ్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ పలు ఆరోపణలు చేసిన నేపథ్యంలో జరిగిన తొలి బోర్డు సమావేశమిదే. ఈ భేటీ అనంతరం ప్రకటించిన మరిన్ని ముఖ్య నిర్ణయాలు..ఎంఎఫ్ లైట్ ఫ్రేమ్‌వర్క్: పాసివ్ ఫండ్ల కోసం సడలించిన మ్యూచువల్ ఫండ్ లైట్ (ఎంఎఫ్ లైట్) ఫ్రేమ్‌వర్క్‌ను సైతం సెబీ ఆమోదించింది. ఇందులో భాగంగా ఫండ్ స్పాన్సర్ల నెట్‌వర్త్, ట్రాక్ రికార్డ్, లాభదాయకత, ట్రస్టీల బాధ్యత, ఆమోద ప్రక్రియ, సమాచార వెల్లడి వంటి పలు అర్హత నిబంధనలను సడలించింది. ఈ వ్యాపారంలోకి తేలికగా ప్రవేశించేందుకు వీలు కల్పించడంతో పాటు కొత్త వారిని ప్రోత్సహించడం, నిబంధనల భారాన్ని తగ్గించడం, ఈ ఫండ్ల వ్యాప్తితో పాటు మార్కెట్లో ద్రవ్య లభ్యత పెంచడం, పెట్టుబడుల వివిధీకరణ, ఆర్థికావిష్కరణలను ప్రోత్సహించడమే ఈ ఫ్రేమ్‌వర్క్ ప్రధానోద్దేశం.బ్లాక్ డీల్.. టీ0 సెటిల్‌మెంట్: ఆప్షనల్ టీ0 సెటిల్‌మెంట్‌లో ట్రేడింగ్ అర్హత కలిగిన కంపెనీల షేర్ల సంఖ్యను సెబీ దశలవారీగా టాప్ 25 (మార్కెట్ క్యాప్‌పరంగా) నుంచి టాప్ 500కు పెంచనుంది. రిజిస్టర్డ్ స్టాక్ బ్రోకర్లందరూ తమ ఇన్వెస్టర్లకు టీ0 సెటిల్‌మెంట్ విధానానికి ప్రవేశం కల్పించవచ్చు.ఇక వేగంగా రైట్స్ ఇష్యూలు: కంపెనీ బోర్డు ఆమోదం తెలిపిన తేదీ నుంచి 23 పని దినాల్లో రైట్స్ ఇష్యూను పూర్తి చేయవలసి ఉంటుంది. ప్రస్తుతం రైట్స్ ఇష్యూ పూర్తికి సగటున 317 రోజుల సమయం పడుతోంది.డిస్‌క్లోజర్లకు మరింత సమయం: మార్కెట్ ట్రేడింగ్ సమయం ముగిశాక పూర్తయ్యే బోర్డు సమావేశ నిర్ణయాలను వెల్లడించేందుకు కంపెనీలకు ప్రస్తుత 30 నిమిషాలకు బదులు అదనంగా 3 గంటల సమయం లభించనుంది. అలాగే, లిటిగేషన్లు, వివాదాలకు సంబంధించిన సమాచారాన్ని వెల్లడించేందుకు ప్రస్తుత 24 గంటలకు బదులుగా 72 గంటల సమయం లభించనుంది. కంపెనీల సమాచార వెల్లడి ప్రక్రియను సులభతరం చేసేందుకు సెబీ సింగిల్ ఫైలింగ్ విధానాన్ని ప్రవేశపెట్టింది.




### ఇన్‌సైడర్ ట్రేడింగ్

నియంత్రణ మండలి ఇన్‌సైడర్ ట్రేడింగ్ నిషేధ నియమావళిలో కనెక్టెడ్ పర్సన్ పరిధిని మరింత విస్తరించింది. తద్వారా మరింత మంది ఈ నిబంధనల పరిధిలోకి రానున్నారు.

### ట్రేడింగ్‌లో సొమ్ము బదిలీకి మరో అప్షన్

ప్రస్తుత ట్రేడింగ్ విధానానికి అదనంగా, స్టాక్ బ్రోకర్లు క్లయింట్లకు యూపీఐ బ్లాక్ మెకానిజం ద్వారా తమ ఖాతాలోని సొమ్మును బ్లాక్ చేసుకోగలిగే వెసులుబాటుతో పాటు 3 ఇన్ 1 ట్రేడింగ్ అకౌంట్ సౌకర్యాన్ని కల్పించాలి. 2025 ఫిబ్రవరి 1 నుంచి ఈ కొత్త నిబంధన అమల్లోకి రానుంది.

### డెరివేటివ్స్ ఊసే లేదు..

ఫ్యూచర్ అండ్ అప్షన్స్ (ఎఫ్ అండ్ ఓ) విభాగంలో రిటైల్ మదుపరుల పాత్రను తగ్గించేలా ఈసారి బోర్డు సమావేశంలో సెబీ పలు సంస్కరణలు చేపట్టవచ్చని విశ్లేషకులు భావించారు. కానీ, నియంత్రణ మండలి ఇందుకు సంబంధించి ఎలాంటి ప్రకటన చేయకపోవడం గమనార్హం. ఎఫ్ అండ్ ఓలో ట్రేడింగ్ నెరుపుతున్న ప్రతి పది మంది రిటైల్ మదుపరులలో 9 మంది నష్టపోతున్నారని ఈమధ్యనే సెబీ అధ్యయన నివేదికను విడుదల చేసింది. అంతేకాదు, ఎఫ్ అండ్ ఓల్లో రిటైల్ మదుపరుల పాత్ర పెరగడంపై సెబీ చీఫ్ బుచ్‌తోపాటు పలువురు గతంలో ఆందోళన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.

# మార్కెట్ మండెన్




### 26,000 దిగువకి నిఫ్టీ
### రూ.3.57 లక్షల కోట్లు ఆవిరి
### స్టాక్ సూచీల భారీ పతనం
### సెన్సెక్స్ 1,272 పాయింట్లు డౌన్

ముంబై: భారత స్టాక్ మార్కెట్ ప్రామాణిక సూచీలు సోమవారం భారీగా క్షీణించాయి. ఇజ్రాయెల్- హిజ్బుల్లా మధ్య యుద్ధం తీవ్రతరం కావడం, జపాన్ మార్కెట్ పతనం నేపథ్యంలో దేశీయంగా ఇన్వెస్టర్లు రిలయన్స్ ఇండస్ట్రీసతో పాటు బ్యాంకింగ్, ఫైనాన్స్, వాహన రంగ షేర్లలో పెద్దఎత్తున లాభాల స్వీకరణకు పాల్పడ్డారు. విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను చైనా ఈక్విటీల్లోకి మళ్లిస్తుండటం, చాలా షేర్లు అధిక ధరల వద్ద ట్రేడవుతున్నాయన్న ఆందోళనలు మన మార్కెట్‌ను మరింత కుంగదీశాయని ఈక్విటీ విశ్లేషకులు పేర్కొన్నారు. దాంతో సెన్సెక్స్ 1,272.07 పాయింట్లు (1.49 శాతం) కోల్పోయి 84,299.78 వద్దకు జారుకుంది. నిఫ్టీ 368.10 పాయింట్ల(1.41 శాతం) నష్టంతో 25,810.85 వద్ద ముగిసింది. గడిచిన రెండు నెలల్లో సూచీకిదే అతిపెద్ద పతనం. అమ్మకాలు పోటెత్తడంతో ఈక్విటీ మార్కెట్ వర్గాల సంపదగా పరిగణించే బీఎసఈ లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.3.57 లక్షల కోట్లు తగ్గి రూ.474.35 లక్షల కోట్లకు (5.66 లక్షల కోట్ల డాలర్లు) పడిపోయింది. సెన్సెక్స్‌లోని 30 లిస్టెడ్ కంపెనీల్లో 25 నష్టపోయాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ షేరు 3.23 శాతం క్షీణించి సూచీ టాప్ లూజర్‌గా మిగిలింది.

### రూ.3,000-3,500 కోట్ల సమీకరణ లక్ష్యం

కంటి వైద్య సేవలందించే డాక్టర్ అగర్వాల్స్ హెల్త్ కేర్ తొలి పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ)కు రాబోతోంది. ఇందుకు అనుమతి కోరుతూ సెబీకి ప్రాథమిక ముసాయిదా పత్రాలు (డీఆర్‌హెచ్‌పీ) సమర్పించింది. ఐపీఓలో భాగంగా సంస్థ రూ.300 కోట్ల తాజా ఈక్విటీ జారీతో పాటు ప్రస్తుత ప్రమోటర్లు, వాటాదారులకు చెందిన 6.95 కోట్ల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ పద్ధతిన విక్రయించనుంది. పబ్లిక్ ఇష్యూ ద్వారా సంస్థ మొత్తం రూ.3,000-3,500 కోట్ల వరకు సమీకరించే అవకాశం ఉంది.

## పోయిన రూ.5 కోట్ల కారు
## పట్టించిన ఎయిర్‌పాడ్స్ - ఎలా అంటే?



ప్రపంచ వ్యాప్తంగా వాహన దొంగతనాలు సర్వసాధారణం అయిపోయాయి. అయితే ఇప్పుడున్న టెక్నాలజీల సాయంతో పోలీసులు దొంగలను అవలీలగా పట్టుకుంటున్నారు. ఇటీవల కూడా అమెరికాలో పోయిన దాదాపు రూ.5 కోట్ల కారును ఎయిర్‌పాడ్‌ల సహాయంతో కనిపెట్టేశారు. యూఎస్ నగరంలోని కనెక్టికట్‌లోని వాటర్‌బరీలో దొంగతనానికి గురైన రూ. 4.81 కోట్ల విలువైన ఒక ఫెరారీ కారును పోలీసులు పట్టుకోగలిగారు. దొంగతనానికి గురైన కారులో యజమాని తన ఎయిర్‌పాడ్‌లను వదిలిపెట్టారు. వాటర్‌బరీ పోలీస్ డిపార్ట్‌మెంట్ అధికారులు యాపిల్ ఫైండ్ మై ఫీచర్ సాయంతో దానిని ట్రాక్ చేసి పట్టుకోగలిగారు.కారులో వదిలిపెట్టిన యాపిల్ ఎయిర్‌పాడ్‌లు దొంగలించిన కారును వేగంగా గుర్తించడానికి సహాయపడ్డాయి. యాపిల్ పరికరాల సాయంతో పోయిన వస్తువులను గుర్తించిన సంఘటనలు గతంలో కూడా కోకొల్లలుగా వెలుగులోకి వచ్చాయి. పోయిన కారు మళ్ళీ దొరకడంతో యజమానికి యాపిల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## సోనీ బ్రావియా సరికొత్త టీవీలు
### బ్రాండ్ అంబాసిడర్‌గా ఎస్ఎస్ రాజమౌళి

హైదరాబాద్ : సోనీ ఇండియా మార్కెట్లోకి బ్రావియా శ్రేణిలో సరికొత్త స్మార్ట్ టీవీలను తీసుకువచ్చింది. సోమవారం నాడిక్కడ జరిగిన కార్యక్రమంలో సోనీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సునీల్ నయ్యర్, టాలీవుడ్ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి ఈ టీవీలను లాంఛనంగా మార్కెట్లోకి విడుదల చేశారు. సినిమా ఈజ్ కమింగ్ హోమ్ కాన్సెప్ట్‌తో 2024 బ్రావియా 7,8,9 సిరీసతో పాటు 3 సిరీస్ టీవీలను తీసుకువచ్చినట్లు కంపెనీ ఎండీ సునీల్ నయ్యర్ తెలిపారు. అంతేకాకుండా బ్రావియా స్మార్ట్ టీవీల కోసం ప్రత్యేకంగా టాలీవుడ్ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళిని బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించుకున్నట్లు ఆయన వెల్లడించారు. టీవీ, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ విభాగంలో ప్రీమియమైజేషన్ ట్రెండ్ రోజురోజుకు పెరిగిపోతోందని, అందుకు తగ్గట్టుగానే తాముఈ కొత్త శ్రేణి టీవీలను తీసుకువచ్చినట్లు ఆయన చెప్పారు. ప్రస్తుతం 55 అంగుళాల విభాగంలో సోనీ వాటా 35 శాతంగా ఉండగా 65, 75, 85 అంగుళాల టీవీ విభాగంలో కంపెనీ వాటా వరుసగా 36 శాతం, 45 శాతం, 49 శాతం వాటా కలిగి ఉందని తెలిపారు.

## చిన్న మొత్తాల
## పొదుపు రేట్లు యథాతథం

న్యూఢిల్లీ: ఈ అక్టోబరు 1 నుంచి ప్రారంభం కానున్న త్రైమాసికానికి చిన్న మొత్తాల పొదుపు పథకాల (స్మాల్ సేవింగ్ స్కీమ్స్) వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ సోమవారం ప్రకటించింది. సెప్టెంబరు 30తో ముగిసే త్రైమాసికానికి ప్రకటించిన రేట్లే అక్టోబరు-డిసెంబరు కాలానికి వర్తిస్తాయని స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వం చిన్న మొత్తాల పొదుపు రేట్లను మార్చకపోవడం వరుసగా ఇది మూడోసారి. మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా కేంద్రం ఈ పథకాల వడ్డీ రేట్లను ప్రతి మూడు నెలలకోసారి సవరిస్తుంటుంది. స్మాల్ సేవింగ్ స్కీమ్స్ పరిధిలోకి వచ్చే సుకన్య సమృద్ధి పథకంపై చెల్లించే వడ్డీ రేటు 8.2 శాతంగా ఉండగా..పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్) రేటు 7.1 శాతంగా, పోస్టాఫీస్ సేవింగ్ డిపాజిట్ రేటు 4 శాతంగా కొనసాగనుంది. కాగా, కిసాన్ వికాస్ పత్రాలపై 7.5 శాతం, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ (ఎన్ఎస్సీ)పై 7.7 శాతం వడ్డీ లభించనుంది.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com